# కల చెదిరింది

కొడాలి సాంబశివరావు

వెంకటేశ్వర్లును ఆఫీసులో అందరూ 'పుస్తకాల పురుగని' గేలి చేస్తుంటారు. నిజానికి అతగాడిలో ఓ జబ్బు వుంది. బజార్లో తన కంట్లో పడ్డ ప్రతి పుస్తకాన్ని ఎలాగో తంటాలు పడి దాన్ని కొని చదివే వరకూ నిద్రపోయేవాడు గాదు. వంటరిగాడు. వెనకా ముందు ఎవ్వరూ లేరు. తాలూకా ఆఫీసులో గుమస్తాగిరి వెలగబెడుతున్నాడు. వచ్చే జీతపు రాళ్ళలో సగం పైగా పుస్తకాలకే ఖర్చు పెడతాడు. అతగాడి అభిమాన రచయిత్రి క్రొత్త పుసకం ఏదైనా వెలువడిందే తరుణంగా కొనేస్తాడు. ఇక, ఆ రోజు చూడాలి అతని ఆరాటం. పుస్తకం పూర్తిగా చదివే వరకూ తిండి మీద కూడా ద్యాస వుండదు. తీరా, పుస్తకం పూర్తిగా చదివాక ఆ రచయిత్రిని ఏ వంద సార్లో తిట్టుకొంటాడు మనసులో. (అవి అభిమానంగా తిట్టేతిట్లులెండి) "అబ్బా ఇంత చక్కగా కథను ఎలా నడిపించిందీ? ఇంత బరువైన ఊహలు ఆమెకెలా వస్తాయో మరి. ఇలాంటి మంచి నవలను రచించి ఎంత మంది అభిమానానికి పాత్రురాలైందో? ఆమె ఎంత అదృష్టవంతురాలు." ఆ మాట అనుకొనేసరికి అసూయ ఈర్ష్యా కలసి, శాంతి - విశ్రాంతి లేకుండా చేస్తాయి అతనికి కొద్దిసేపు.

వెంకటేశ్వర్లుకు చాలా కాలంగా ఒక కోరిక గుండెల్లో అభిసారికలా అలంకరించుకొని ఎదురు తెన్నులు చూస్తున్నాడు. ఎలాగైనా ఒక కథ రాసి తానూ ఓ రచయిత నైపోవాలని ఉబలాట పడుతుండేవాడు. ఆ కోరిక అతనిలో రోజు రోజుకూ పెరిగి, బలంగా అల్లుకుపోయింది. ఎన్నోసార్లు కథలు వ్రాయాలని తెల్లకాగితాలను ముందేసుకొని, కలం చేతబట్టి ఆలోచిస్తూ కూర్చునేవాడు.

అతడా విధంగా గంటలు తరబడి ఆలోచించినా కథకు కావాల్సిన "క్లూ" దొరికేది కాదు. చివరకు నిరాశచెంది కాగితాల్ని ప్రక్కకు నెట్టి మంచంమిదకు చేరేవాడు. కథ రాయలేకపోయాననే మనస్తాపంతో నిద్ర ఓ పట్టాన పట్టేది గాదు. ఎప్పటికో నిద్రాకన్య కరుణించి అతని మనస్తాపాన్ని పోగొట్టి తనలో ఇముడ్చుకొనేది. ఆ కలత నిద్రలో కలలు....తీయని కలలు _ఆ కలల్లో కవియై పోయినట్టు, అందమైన ఆలోచనలతో పరవశించిపోతూ, తృప్తి చెంది, పూర్తిగా నిద్రలో వొరిగిపోయేవాడు.

*

అంబాసిడర్ పోర్టికోలో ఆగింది. నౌకరు రంగయ్య డోరు తెరిచి నుంచున్నాడు.

# కల చెదిరింది

సారథి కారు దిగాడు డ్రైవరు బ్రీఫ్‌కేస్ తీసికొని సారధివెంట నడిచాడు.

మేడమీద అతని గదిలోకి వచ్చి సూటు విప్పే ఓపికలేక అలాగే సోఫాలో ఒరిగాడు సారధి ఎందుకో అతనికి కొంచెం బద్ధకంగా వుంది సోఫాలో కాసేపు అలాగే వుండి పోయాడు. రంగయ్య టీ తెచ్చాడు. నెమ్మదిగా టీ త్రాగి స్నానంచేసి అలసట తీర్చుకొన్నాడు కొంచంసేపు.

నైట్ డ్రెస్ వేసుకొని బాల్కనీ పైకి వెళ్లాడు చల్లని గాలి సేద దీర్చుతున్నది పూల సౌరభాలు మనసుకి మత్తు కలిగిస్తున్నాయి సారధికి ప్రతిరోజూ సాయంకాలం బాల్కనిలో కుర్చీ వేసుకొని కూర్చొని, సాయం సంధ్య, మారి పోయే ప్రకృతి అందాలు చూడటం అతనికి చాలా ఇష్టం. అప్పుడు అతనిలో ఏవేవో భావాలు రేకెత్తేవి అతనిలోవున్న కవితావేశానికి రూపకల్పన జరిగేది.

సారధి సగం రాసిన నవల పూర్తి చేయుటానికి ఉపక్రమించాడు ఇంతలో నౌకరు రంగయ్య వచ్చి 'బాబుగారు మీ కోసం ఎవరో వచ్చారు హాల్లో కూర్చో బెట్టాను " వినయంగా చేతులు ముడుచుకొని చెప్పాడు.

"సరే, నేనిప్పుడేవస్తా! వారికి టీ, కాఫీ ఏంకావాలో చూడు " అంటూ రాస్తున్న కాగితాలను పక్కకు నెట్టి మరో నిమిషంలో హాల్లోకి వచ్చాడు సారధి సారధి రాకను గమనించి సోఫాలోకూర్చున్న ఇద్దరు వ్యక్తులు నమస్కరించారు. ప్రతి నమస్కారం చేస్తూ వారి కెదురుగా వున్న సోఫాలో కూర్చుంటూ, వారిని పరీక్షగా చూసాడు సారధి.

ఒకతను కాఫీ కలర్ ఫుల్ సూటు ధరించాడు. "టి" ఆకారంలో చెంపలుదిగిన హెయిర్ కటింగ్స్, ఆరడుగుల భారీ విగ్రహం. పచ్చని దేహ ఛాయతో మిస మిస లాడుతూ ఆకర్షణీయంగా వున్నాడు రెండవతను బుర్ర మీసాలు గోల్డు కలర్ ఫ్రేమ్ కళ్లజోడు. చేతి నాలుగేళ్లకు నాలుగు వుంగరాలు. తెల్లని గ్లాస్కో దుస్తులు అతని వున్నతస్థితిని చాటుతున్నాయి.

"వీరు డైరెక్టర్ మోహన్‌గారు. నేను శారదా ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ కృష్ణారావుని" అంటూ బుర్రమీసాలతను వారిద్దర్ని పరిచయం చేసుకొన్నాడు. నౌకరు రంగయ్య ట్రే తో కాఫీ తెచ్చాడు. ముగ్గురూ కాఫీ తాగారు

"ఇంతకీ మీరొచ్చిన పని ... ?" అడిగాడు సారధి

"మీరు 'సారధి కలం పేరుతో వ్రాసిన 'ఆశాజీవులు' నవల చదివాం చాలా బావుంది మీరు అంగీకరిస్తే సినిమా తియ్యాలనుకున్నారు వీరు ఆ విషయమై మీతో కలిసి మాట్లాడదామనే వచ్చాము మరి. మీ ఉద్దేశం తెలియజేస్తే ...' అన్నాడు సూటువాలా అదుకు 'బా' నన్నట్లు తలూపాడు బుర్రమీసాలాయన

"అలాగే! కాని మీరు సినిమా తియ్యాలంటున్నారు నవలను మీకు అనుకూలమైన రీతిగా మార్చుకోవచ్చు కాని అసలు మూల కథను మార్పుకి చెయ్యక పోతే నా కేమి అభ్యంతరంలేదు " అన్నాడు సారథి

సూటు వాలా, బుర్ర మీసాలాయన, కాసేపు తర్జన భర్జన కొనసాగించి, చివరకు "ఆశాజీవులు" నవలను సినిమా తియ్యటానికి ఒప్పందం కుదుర్చుకొని. కొంత

[మిగతా ౬౯ వ పేజీలో]

షంతో.

"చాలా కొట్టావు .. ఈసారి వచ్చినప్పుడు ఒక వారానికి సరిపడేలా చీల్చు"

"అట్టాగే" అని మరుక్షణంలో ఉత్తరాన్ని యిచ్చాడు యిక ఆలస్యం చేయకూడదన్నట్లుగా. మడత పెట్టిన ఉత్తరాన్ని విప్పుతూ మేష్టారు "యిందులో ఏం పెద్ద విషయం ఉన్నట్లు కనిపించదు. బహు తక్కువ వ్రాశారు!" కాస్సేపు ఆగి "మీ తాలూకు బంధువు లెవరైనా విశాఖపట్నంలో వున్నారా?"

"ఏం బాబూ అక్కడ మా పెద్దప్ప వుంటన్నాది అడనుంచే నేటి?" ఆత్రంగా అడిగాడు మా నాన్న

"ఆఁ ఆఁ అక్కడ నుండే ఆమె గత మంగళవారం రాత్రి చచ్చిపోయిందట"

"ఓరి భగవంతుడా అప్పుడే దానికి ఏళ్లు సెల్లిపోనాయా?" గొంతుక గాద్గదికమై "బాబూ ఓ పాలి అంతా సదువు అసలేటి జరిగిందో తెల్తదేమో"

మా నాన్న అడిగిందానికి మేష్టారు కాదన లేదు ఆయన ఏం చదువుతాడోనని నేను శ్రద్ధగా నుంచున్నాను

"సందలాడ రామయ్యకు వందనాలు మీ అప్పదొండప్ప మంగళవారం చచ్చిపోనాది" అంతులో యింకా విషయం ఏమైనా వ్రాసి వుందో లేదో తెలియదు కాని ఇక చదవక్కర్లేనట్టుగా ఆ ఉత్తరాన్ని మా మీదకు విసిరాడు క్రిందపడ్డ ఉత్తరాన్ని చేతితో తీసి మేష్టారు దగ్గర శలవు తీసుకుని జాగ్రత్తగా మెట్లుదిగి బయటకు వచ్చాం అప్పటి దాకా కన్నుల్లో ఆగిన కన్నీటిని కండువాతో తుడుచుకున్నాడు మా నాన్న బాధతో ఆవేదనతో మా నాన్ననుచూచి నా హృదయం బాధతో మెలితిరిగింది ఏం చేయలేక మా నాన్నను అనుసరించాను

★

# కల చెదిరింది

(8వ పేజీ తరువాయి)

డబ్బు అడ్వాన్సుగా ఇచ్చి సారథి వద్ద సెలవు తీసికొని వెళ్ళిపోయారు.

* * *

"ఆశాజీవులు" పిక్చర్ రిలీజ్ అయింది. భారీ ఎత్తున రంగుల్లో నిర్మించుట వలన ప్రజల్ని ఎక్కువగా ఆకర్షించింది ముఖ్యంగా స్త్రీలను విపరీతంగా ఆకర్షించింది హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో శతదినోత్సవం జరుపుకుంది ఉత్తమచిత్రంగా అవార్డు బహుమతి పొందింది

"ఆశాజీవులు" విజయంతో సారథి విలువ మరోమెట్టు పైకి పెరిగింది అభిమానుల వద్దనుంచి వచ్చే ఉత్తరాలు, పత్రికలకు సీరియల్ రాసివ్వమని మరో ప్రక్క ఎడిటర్లు, మంచి సినిమాకు పనికొచ్చే కథను రాసివ్వమని ప్రొడ్యూసర్ల పోరు ఇవన్నీ కలిసి సారథిని ఉక్కిరిబిక్కిరి చేశాయి.

* * *

తలుపులు దబదబ శబ్దానికి "కల చెదిరిపోయి" ఉలిక్కిపడి లేచాడు వెంకటేశ్వర్లు "ఛీ పాడుదానా బంగారంలాంటి కల చెదరగొట్టింది" అని పనిమనిషిని మనసులో తిట్టుకొంటూ బద్ధకంగా ఒకసారి ఒళ్లు విరుచుకొంటూ వెళ్లి తలుపు తీశాడు. ఎదురుగా పనిమనిషి మంగ నిలబడివుంది "ఏటి బాబు! ఇయ్యాల ఇంత పొద్దెక్కేదాకా నిద్రోతున్నారు?" చిన్నగా నవ్వుకొంటూ లోనికెళ్లి తనపనిలో లీనమైంది మంగ

ప్రభాకరుని వెడికిరణాలు సూటిగా వెంకటేశ్వర్లు కళ్లలో జొరబడి నిద్రమత్తును తరిమేస్తున్నాయి "అంతవరకూ తాను కలలో "సారథి" కలం పేరుతో వ్రాసిన ... వగైరా ... వగైరాలు గుర్తుకువచ్చి తన కోరిక కలలో నెరవేరినందుకు మనసారా నవ్వుకొన్నాడు వెంకటేశ్వర్లు. ★